# జోరుగా బీజేపీలో చేరికలు



- ఎన్నికల ముందర బీజేపీ పాచికలు

**మాసాయిపేట సెప్టెంబర్ 2 (సిరి న్యూస్):** దేశంలో కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి గ్రామాల యువత భారతీయ జనతా పార్టీలో చేరుతున్నారని జిల్లా అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం రోజున మాసాయిపేట మండలం కొప్పులపల్లి గ్రామంలో వివిధ పార్టీలకు చెందిన సుమారు 25 మంది యువకులకు భారతీయ జనతా పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా స్వాగతించారు. గ్రామానికి చెందిన అగ్రవరం శ్రీకాంత్, దేవుని భాను ప్రసాద్, సందీప్ గౌడ్, అగ్రహారం గణేష్, అగ్రహారం రాజు, కర్రే రాజు, విగ్నేష్, దేవనూరి గణేష్, బాలయ్య, యాదగిరి, కొత్తూరు కిషన్ తదితరులు బిజెపిలో చేరారు. వారిని జిల్లా అధ్యక్షులు మల్లేష్ గౌడ్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలని దిశా నిర్దేశం చేశారు. కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు మొలుగు నాగేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు పాపన్న శ్రీకాంత్, శివకుమార్ గౌడ్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు నగేష్, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు ఆకారం బాబు, సోషల్ మీడియా కన్వీనర్ దేవనూరి సాయి, సీనియర్ నాయకులు ముక్క యాదగిరి, ఆర్ఎస్ఎస్ పోచయ్య, రాజిరెడ్డి, ఇంద్రసేనారెడ్డి, భూత్ అధ్యక్షులు రాములు, రవి, శ్రీనివాస్ మాసాయిపేట రెడ్డి, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వైఎస్సార్, సీఎంఆర్ వర్ధంతి



**చేగుంట సెప్టెంబర్ 2 (సిరి న్యూస్):** చేగుంట పట్టణ కేంద్రంలో మంగళవారం వైయస్ రాజశేఖర్ రెడ్డి, దుబ్బాక నియోజకవర్గ నాయకులు మాజీ మంత్రి ముత్యంరెడ్డి ఆరవ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకుడు చెరుకు శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ ఇతర నాయకులఆధ్వర్యంలో ఘన నివాళి అర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చెరుకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి, సంక్షేమ,కార్యక్రమాలు,పాఠశాలలు , రోడ్లు , చెక్ డాములు, ఇతర సంక్షేమాలు చేపట్టి, అప్పటి ఉమ్మడి రాష్ట్ర స్థాయిలోనే గుర్తింపు తీసుకువచ్చిన వారు అని అన్నారు. వారి ఆశాయాలను ముందు ముందుకు కొనసాగించాలంటే, కాంగ్రెస్ పార్టీ నాయకులు కష్టపడి ఎంపీటీసీ , జడ్పిటీసి , సర్పంచ్ స్థానాలను గెలిచి వారిని ఆదర్శంగా తీసుకొని ఈ ప్రాంత సంక్షేమం కోసం అభివృద్ధి సంక్షేమానికి పాటుపడితేనే నిజమైన నివాళులు అర్పించే వాళ్ళమవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వివిధ సంఘాల నాయకులు, వివిధ మండలాల అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు

# నష్టాలపై నివేదిక తయారు చేయాలి

- భవిష్యత్ కార్యాచరణ సిద్ధం చేసుకోవాలి
- భారీ వర్షాల పై వివిధ శాఖల మండల అధికారులతో సమీక్ష సమావేశం




**నార్సింగి, సెప్టెంబర్ 2 (సిరి న్యూస్):** మండల కేంద్రంలోని రైతు వేదికలో తహశీల్దార్ గ్రేస్ బాయి, ఎంపీడీఓ ఆనంద్ ల ఆధ్వర్యంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలు, కురుస్తాయన్న భారీ వర్షాల హెచ్చరికల నేపథ్యంలో అన్ని శాఖల మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల ప్రత్యేక అధికారి నీలిమ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నీలిమ మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు జరిగిన నష్టాల పై వివిధ శాఖల మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించామని తెలిపారు. కురిసిన భారీ వర్షాల వల్ల కలిగిన నష్టాల పై శాఖల వారీగా నివేదికను తయారు చేయాలని, నివేదికను కలెక్టరేట్ కు అందిస్తామని అన్నారు. భారీ వర్షాలతో జరిగిన నష్టాలను దృష్టిలో ఉంచుకొని, భారీగా వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో భవిష్యత్ కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని, తద్వారా ఆస్తి, ప్రాణ నష్టం వాటిల్లకుండా జాగ్రత్త పడవచ్చని సూచించారు. ముఖ్యంగా గ్రామ పంచాయతీ కార్యదర్శులు, విద్యుత్, ఆరోగ్య, ఇరిగేషన్ శాఖ వారు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. మండల విద్యాధికారి, అంగన్వాడీ టీచర్లు ఇతర శాఖల వారు కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. రోగాలు ప్రబలే అవకాశాలు ఉన్నందున ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని, శిధిల గృహాలలో నివసించే వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, ఎప్పటికప్పుడు కూలిన ఇళ్ళు ఇతర నష్టాల పై నివేదికను అందివ్వాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ రవి కుమార్, ఇరిగేషన్ ఏఈ సాయి కిరణ్, విద్యాధికారి గంగా బాయి, పంచాయతీ రాజ్ ఏఈ అభినవ్, ఆర్ డబ్ల్యూ ఎస్ స్వప్న, అన్ని గ్రామాల పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఇతర రాష్ట్రాల విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ



**మనోహరాబాద్, సెప్టెంబర్ 2 (సిరి న్యూస్):** మండలంలోని కూచారం గ్రామపంచాయతీ పరిధిలోని డిల్లాయి గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో ఇతర రాష్ట్రాల నుండి వచ్చి పరిశ్రమలలో పనులు చేస్తున్న కార్మికుల పిల్లలు ఈ పాఠశాలలో చదువుతున్నారు. మంగళవారం గ్రామ యువకులు వారికి పలకలు , నోటుబుక్కులు, పెన్సిల్లు, ప్లేట్లు, గ్లాసులు, ఇతర స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ పంపిణీ కార్యక్రమంలో అనిల్ కుమార్, ఇమ్మానియేల్, రాజు, రాకేష్, ప్రభాకర్, ప్రవీణ్, నవీన్, సాయి, అభిలాష్, హర్షవర్ధన్, నవీన్ లు పాల్గొన్నారు.

# రైతు సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

- డీఎస్పీని కలిసిన మెదక్ రైతు రక్షణ సమితి సంఘం నాయకులు



**శివంపేట్ సెప్టెంబర్ 2 (సిరి న్యూస్):** తెలంగాణ రైతు రక్షణ సమితి మెదక్ జిల్లా కమిటీ సభ్యులు మంగళవారం తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. తెలంగాణ రైతు రక్షణ సమితి మెదక్ జిల్లా అధ్యక్షులు అక్కమొల్ల మైసయ్య యాదవ్ ఆధ్వర్యంలో జిల్లా కమిటీ సభ్యులు తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్‌కు శాలువా కప్పి సన్మానించారు. మైసయ్య యాదవ్ మాట్లాడుతూ.. రైతు సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. తన వంతు సహాయ సహకారాలు రైతులకు ఎప్పుడు ఉంటుదని డీఎస్పీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్, ముఖ్య సలహాదారులు మిరియాల చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి బోయిన రమేష్ యాదవ్, జిల్లా ప్రచార కార్యదర్శి ఎంఎల్ యాదవ్, జిల్లా కార్యవర్గ సభ్యులు బీ. మహేష్ నాయక్, గణేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# శాంతి పూర్వక, సామరస్య వాతావరణలో పండుగలు జరుపుకోవాలి



**నార్సింగి, సెప్టెంబర్ 2 (సిరి న్యూస్):** మిలాద్ ఉన్ నబీ పండుగను పురస్కరించుకుని స్థానిక పోలీస్ స్టేషన్ లో ముస్లిం మత పెద్దలతో శాంతి కమిటీ సమావేశాన్ని ఎస్ఐ బీమరి సృజన ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా సృజన వినాయక నిమజ్జనాలు, మిలాద్ ఉన్ నబీ పండుగలు కలిసి వచ్చిన సందర్భంగా శాంతి పూర్వక, సామరస్య వాతావరణలో నిర్వహించుకోవాలని సూచించారు. మండలంలో గతంలో కలిసి మెలిసి పండుగలను చేసుకున్న విధంగానే ప్రతి ఏడు చేసు కోవాలని కోరారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడవద్దని, వదంతులను నమ్మవద్దని, వదంతులను వ్యాప్తి చేసిన వారి పై చట్ట పరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనుమాస్పద వ్యక్తులు, సామగ్రి, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు పాల్పడినట్లు కనబడితే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని ఎస్ఐ బీమరి సృజన తెలిపారు.